పుట్టపర్తి చిత్రావతి తీరంలో ఫుడ్ కోర్టు ప్రారంభం

భక్తులు,పర్యాటకులకు ఆధునిక ఆహార వేదిక

యువతకు ఉపాధి.. చిత్రావతికి కొత్త కళ

పుట్టపర్తి,జూలై10.అక్షర టైమ్స్:- పుట్టపర్తిని పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసే దిశగా మరో కీలక అడుగు పడింది. చిత్రావతి నది తీరంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఫుడ్ కోర్టును జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.వేదమంత్రాల నడుమ రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం ఫుడ్ కోర్టులో ఏర్పాటు చేసిన వివిధ ఆహార స్టాళ్లను సందర్శించి అక్కడ కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహార సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేశామని తెలిపారు. చిత్రావతి నది పరిసరాలను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని, ఆ ప్రణాళికలో భాగంగానే ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుందని వివరించారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఫుడ్ కోర్టు ద్వారా సందర్శకులకు మెరుగైన సేవలతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, చిన్న వ్యాపారులకు ఆదాయ వనరులు పెరుగుతాయని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, తహసీల్దార్ సంహిత, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా/శ్రీ సత్యసాయి జిల్లా

చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్‌తో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

నారా లోకేష్ ఆధునిక సాంకేతిక దృక్పథంతో రైతులకు నూతన అవకాశాలు

న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి వ్యవసాయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

నిపుణుల అనుభవాలను శింగనమల నియోజకవర్గ రైతులకు చేరవేస్తాం

శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

అనంతపురం,జూలై10.అక్షర టైమ్స్:- రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగంలో ఆధునిక సంస్కరణలు, శాస్త్రీయ విధానాలపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలనే లక్ష్యంతో న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వ్యవసాయం, భూమి, నీటి వనరులపై రెండు రోజుల వర్క్‌షాప్‌లో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల ఎమ్మెల్యేలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విధాన రూపకర్తలతో కలిసి నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ అవకాశాలు, రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, నీటి వనరుల సమర్థ వినియోగం, భూ పరిపాలన, జన్యుమార్పు పంటలు, జీన్ ఎడిటింగ్, సుస్థిర వ్యవసాయం, ఆహార భద్రత వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. వ్యవసాయ రంగంపై ప్రత్యేక మక్కువ, రైతుల సంక్షేమంపై ఉన్న నిబద్ధతతో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ జాతీయ స్థాయి వ్యవసాయ వర్క్‌షాప్‌లో అత్యంత ఆసక్తితో పాల్గొన్నారు. వ్యవసాయ రంగంలో ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఆధునిక విధానాలు, శాస్త్రీయ సాంకేతికత, నీటి వనరుల సమర్థ వినియోగం, రైతుల ఆదాయాన్ని పెంచే వినూత్న నమూనాలపై ప్రత్యేక దృష్టి సారించి నిపుణులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన "స్వర్ణాంధ్రప్రదేశ్ -- 2047" విజన్‌లో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారని తెలిపారు. రైతు ఆదాయం పెరగడం, నీటి వనరుల సమర్థ వినియోగం, ఆధునిక సాంకేతికతను గ్రామీణ వ్యవసాయంలోకి తీసుకురావడం, విలువ ఆధారిత వ్యవసాయం, ఎగుమతుల ప్రోత్సాహం వంటి లక్ష్యాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. అదేవిధంగా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ రంగంలో డిజిటల్ సాంకేతికత, ఆవిష్కరణలు, యువ రైతులకు నూతన అవకాశాలు, అగ్రిటెక్ సంస్థల ప్రోత్సాహం, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ జాతీయ వర్క్‌షాప్‌లో ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, శాస్త్రవేత్తలతో జరిగిన చర్చల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, వ్యవసాయ సంస్కరణలు, నీటి నిర్వహణ, పంటల ఉత్పాదకత పెంపు, శాస్త్రీయ వ్యవసాయం, మార్కెట్ అనుసంధానం, సాంకేతిక సేవల విస్తరణ వంటి అంశాలను వివరించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని కేంద్రంగా పెట్టుకుని ముందుకు సాగుతున్న విధానాలు ఇతర రాష్ట్రాల ప్రతినిధుల ప్రశంసలు పొందాయని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ వ్యవసాయ విధానాలను అధ్యయనం చేసి, శింగనమల నియోజకవర్గ రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. శాస్త్రీయ వ్యవసాయం, సూక్ష్మ నీటిపారుదల, సాంకేతిక ఆధారిత సాగు, మార్కెట్ అవకాశాల విస్తరణ ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ గారి ఆధునిక ఆలోచనలతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం దేశానికి ఆదర్శంగా నిలిచేలా ప్రభుత్వం వేగంగా పనిచేస్తోందని, ఆ లక్ష్యాల సాధనలో శింగనమల నియోజకవర్గాన్ని ముందంజలో నిలబెట్టేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టం చేశారు.

పీవీకేకేలో ఓరియంటేషన్ కు విశేష స్పందన

అనంతపురం,జూలై10.అక్షర టైమ్స్:- స్థానిక రుద్రంపేటలోని పీవీకేకే ఐటి డిప్లొమా కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన డిప్లొమా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం నిర్వహించిన ఓరియంటేషన్-2026 కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు 800 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కళాశాల విద్యా విధానం, కోర్సుల ప్రత్యేకతలు, ఉపాధి అవకాశాలు, శిక్షణా విధానంపై సమగ్ర అవగాహన పొందారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా. పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. నేటి సాంకేతిక ప్రపంచంలో డిప్లొమా విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు క్రమశిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకుంటే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలతో పాటు ప్రముఖ పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ సంస్థల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. పీవీకేకే ఐటి డిప్లొమా కళాశాల జిల్లాలో నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని అన్నారు. అనంతరం పీవీకేకే ఐటి డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎన్.ఎస్. వైభవ్ మాట్లాడుతూ.. డిప్లొమా కోర్సుల ప్రత్యేకత, ఉన్నత విద్యకు అందుబాటులో ఉన్న అవకాశాలు, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న శిక్షణ, అత్యాధునిక ల్యాబ్ సౌకర్యాల గురించి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ విద్యా సంవత్సరంలో 420 సీట్లకు 420 సీట్లు పూర్తిగా భర్తీ కావడం కళాశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు అడిగిన ప్రశ్నలకు అధ్యాపకులు సమగ్రంగా సమాధానాలు అందించి వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి కె. శ్రీకాంత్ రెడ్డి, పీవీకేకే ఐటి కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, డిప్లొమా విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఏర్పాటు చేయండి

పెద్దవడుగూరు,జులై 10.అక్షర టైమ్స్:- మండల పరిధిలోని లక్షుంపల్లి గ్రామంలో జిల్లా సంయుక్త డాక్టర్ శ్రీనివాసులు పెద్దవడుగూరు పశు వైద్యాధికారి ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులతో సమావేశమై మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని అన్నారు ఇందులో మహిళలే సభ్యులుగా ఉంటారని వివరించడం జరిగింది. మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ ఏర్పాటుకు గ్రామంలో 11 మంది పాల ఉత్పత్తిదారులు ఉంటే సరిపోతుందని , ఆ పైన ఎంతమంది అయినా ఈ సంఘంలో సభ్యులుగా ఉండవచ్చునని,ఒక్కొక్కరి ప్రవేశ రుసుము కేవలం 100 రూపాయలుమాత్రమేనని ,ఒకసారి సభ్యత్వం చెల్లించినచో మరల జీవితాంతం చెల్లించాల్సిన అవసరం లేదని తెలియజేశారు. ఈ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీకు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుందని, ఏవైనా ప్రభుత్వం విడుదల చేసిన స్కీముల్లో మీకు ప్రాధాన్యత ఉంటుందని సహాయ సంచలకు డాక్టర్ శ్రీనివాసులు తెలియజేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు మండల పశువైద్యాధికారి డాక్టర్ రమేష్, గ్రామ పాడి రైతులు, పశుసంవర్ధక సహాయకులు తేజస్విని ,శిరీష ,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ నియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

రెండు నెలలలోపు సిబ్బంది ఖాళీలలో పూర్తి చేస్తాం

పామిడి,జూలై10.అక్షర టైమ్స్:- మండల కేంద్రమైన పామిడి పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయము నందు ఏపీ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీసంస్థ నేతృత్వంలో గుత్తి డివిజన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పండ్లతోటల రైతులు సమస్యల పట్ల అధికారులకు అర్జీలు అందించి పాల్గొన్న అధికారులకు సమస్యలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 29 గ్రామాలు ఉండగా సిబ్బంది కొరత వల్ల విద్యుత్ సరఫరా సరిగా లేదని, లైన్ ఇన్స్పెక్టర్లు,లైన్మెన్,వెల్పర్లు అంతా దాదాపు 9 మంది కంటే ఎక్కువ లేరని, మిగతా పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యుత్ సరఫరాలో తీవ్రమైన లోటు ఏర్పడిపండ్ల తోటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. ఏఈ మధుసూదన్ రావు దృష్టికి తీసుకువస్తే ఆయన ఎంతో ఓర్పు, సహనంతో సమాధానం ఇస్తూ మూడేళ్లుగా రైతులను చల్లార్చి పంపుతున్నాడన్నారు. ఇలాగే అయితే రైతులు ధర్నాలు దీక్షలు నిరాహార దీక్షలు రాస్తారోకోలు లాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని రైతు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీజీఆర్ఎఫ్ చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి వి.శ్రీనివాసఆంజనేయమూర్తి, ఏడిఇ సాయిశంకర్, డీఈ పద్మనాభపిళ్లై, ఏఈ మధుసూదనరావు, స్వతంత్ర సభ్యురాలు డబ్ల్యు విజయలక్ష్మి తదితర పాల్గొన్న అధికారులందరూ ప్రధానమైన సిబ్బంది కొరతను తీరుస్తామని,రెండు లోపుల ఖాళీలను భర్తీ చేసి సమగ్రమైన విద్యుత్తును సరఫరా చేస్తామని, ప్రతిగ్రామంలో ప్రజలకు రైతులకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, అంతవరకు ఓర్చుకోవాలని హామీ భరోసా ఇవ్వడంతో రైతులు సంతృప్తి చెందారు.

రేపే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

పామిడి,జూలై10.అక్షర టైమ్స్:- స్థానిక పామిడి పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం (అమ్మవారి శాల)లో 12వతేదీ ఆదివారంన పామిడి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రిలో ప్రఖ్యాతి చెందిన వైద్య నిపుణులచే ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు నూతన లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పట్రా శ్రీనివాసులయాదవ్ లు శుక్రవారం పత్రికా ప్రకటనలో ప్రత్యేకంగా తెలిపారు. కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల కంటి ఆపరేషన్లను ఉచితముగా ఆపరేషన్లు చేస్తారన్నారు.శంకరకంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు.కంటి వైద్య శిబిరంలో పాల్గొనువారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్ ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు.ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు కూడా పాల్గొనవచ్చునని ఈ అవకాశమును కంటి జబ్బు ఉన్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రఘువీర్, కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

గుత్తిలో మట్కాపై పోలీసుల దాడి ముగ్గురు పట్టివేత రూ.48,300 స్వాధీనం

గుత్తి,జూలై10.అక్షర టైమ్స్ రిపోర్టర్ ఆదినారాయణ : అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని విశ్వసనీయ సమాచారం మేరకు గుత్తి సీఐ పర్యవేక్షణలో గుత్తి అర్బన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది శుక్రవారం పత్తికొండ రోడ్డులోని రైల్వే బ్రిడ్జి కింద మట్కా నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులపై దాడి నిర్వహించారు. దాడిలో మట్కా నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.48,300 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు గుత్తి అర్బన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపారు.అక్రమ జూదం, మట్కా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసుల ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

కన్నుమూసిన తోటి డ్రైవర్ కుటుంబానికి అండగా ఆటో కార్మికులు

రూ.6,500 ఆర్థిక సాయం అందజేత

మానవత్వం చాటుకున్న ఆటో నజీర్ బృందం

గుత్తి,జూలై10.అక్షర టైమ్స్ రిపోర్టర్ ఆదినారాయణ : అనంతపురం జిల్లా గుత్తి మండలంలోని కష్టకాలంలో తోటి మనిషికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని గుత్తి, గుత్తి ఆర్ఎస్ ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు నిరూపించారు. గుత్తి ఆర్ఎస్ ఎస్పీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ ప్రతాప్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున రెండు, గంటల సమయంలో ఆయన మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గుత్తి, గుత్తి ఆర్ఎస్ ప్రాంతాలకు చెందిన ఆటో డ్రైవర్లు సామాజిక కార్యకర్త ఆటో నజీర్ ఆధ్వర్యంలో వెంటనే స్పందించారు. మృతుడి కుటుంబానికి తమ వంతు చేయూతగా విరాళాలు సేకరించి రూ.6,500ను ప్రతాప్ కుమారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆటో నజీర్ మాట్లాడుతూ, "జీవితం శాశ్వతం కాదు. మనిషి చేసిన మంచి, అవసరంలో అందించిన చేయూత మాత్రమే చిరస్థాయిగా నిలుస్తాయి. కష్టాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు ఈ క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచిన గుత్తి, గుత్తి ఆర్ఎస్ ప్రాంతాల ఆటో డ్రైవర్లందరికీ, ముఖ్యంగా ఆటో నజీర్ బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తోటి కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచి దాతృత్వం, సేవాభావం, మానవత్వాన్ని చాటుకున్న గుత్తి ఆటో డ్రైవర్లను స్థానికులు అభినందించారు.

పి ఆర్ ఎస్ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

వ్యవసాయం,భూమి, నీటి వనరులపై కీలక చర్చలు

బుక్కరాయసముద్రం,జులై10.అక్షర టైమ్స్:- దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో పి ఆర్ ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. వ్యవసాయం, భూమి, నీటి వనరులు అనే అంశాలపై నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో పలు కీలక సెషన్‌లకు ఆమె హాజరయ్యారు. ల్యాండ్ గవర్నన్స్ - భూ పాలన, భూ రికార్డుల ఆధునికీకరణ జనటికల్లి మోడిఫైడ్ క్రాప్స్ - వ్యవసాయంలో జన్యు మార్పు పంటలు జని ఎడిటింగ్ - జీన్ ఎడిటింగ్ సాంకేతికతలు సూస్తాయినబ్లె అగ్రికల్చర్ అండ్ ఫుడ్ సిస్టమ్- సుస్థిర వ్యవసాయం మరియు ఆహార వ్యవస్థ ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ భారత వ్యవసాయ రంగంలో విధానాలు, ఆధునిక సాంకేతికత, సుస్థిర ఆహార వ్యవస్థల నిర్మాణం వంటి కీలక అంశాలపై నిపుణుల నుంచి విలువైన అవగాహన పొందే అవకాశం లభించడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలోని రైతులకు మేలు చేసేలా ఈ వర్క్‌షాప్‌లో నేర్చుకున్న అంశాలను అమలు చేసేందుకు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

కలివిడిగా అభివృద్ధి వైపు సాగుదాం

రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు

తాడిపత్రి,జూలై10.అక్షర టైమ్స్:- "విడివిడిగా కాదు..అందరం కలివిడిగా అభివృద్ధి వైపు సాగుదాం" అని రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లన్నగారి రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ నెల 12న ఉమ్మడి అనంతపురం జిల్లా గుత్తిలో, కార్పొరేషన్ చైర్‌పర్సన్ సి. సావిత్రి అధ్యక్షతన జరగనున్న రజక ఆకాంక్ష సభ-6ను విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం తాడిపత్రిలో జరిగిన రజక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు.కూటమి ప్రభుత్వం రజకుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.రజక కార్పొరేషన్ సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తోందని తెలిపారు. రజకుల హక్కుల సాధన కోసం, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ ఆకాంక్ష సభలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. కాబట్టి జిల్లాలోని రజక సంఘాల నాయకులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున గుత్తి సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రజక సంఘ నాయకులు సుబ్బరాయుడు, నాగరాజు, నాగమున్నయ్య, ఎల్లప్ప, మూర్తి, ఎల్ఐసీ సీనా, నాగశేఖర్, చక్రపాణి, ఓబులేసు, నారాయణస్వామి, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి చిత్రావతి తీరంలో ఫుడ్ కోర్టు ప్రారంభం

భక్తులు,పర్యాటకులకు ఆధునిక ఆహార వేదిక

యువతకు ఉపాధి.. చిత్రావతికి కొత్త కళ

పుట్టపర్తి,జూలై10.అక్షర టైమ్స్:- పుట్టపర్తిని పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసే దిశగా మరో కీలక అడుగు పడింది. చిత్రావతి నది తీరంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఫుడ్ కోర్టును జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.వేదమంత్రాల నడుమ రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన అనంతరం ఫుడ్ కోర్టులో ఏర్పాటు చేసిన వివిధ ఆహార స్టాళ్లను సందర్శించి అక్కడ కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహార సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేశామని తెలిపారు. చిత్రావతి నది పరిసరాలను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని, ఆ ప్రణాళికలో భాగంగానే ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుందని వివరించారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఫుడ్ కోర్టు ద్వారా సందర్శకులకు మెరుగైన సేవలతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, చిన్న వ్యాపారులకు ఆదాయ వనరులు పెరుగుతాయని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, తహసీల్దార్ సంహిత, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

పిఎండిఎస్ ప్రక్రియ వేగవంతం

తాడిమర్రి,జూలై10,.క్షర టైమ్స్:- తాడిమర్రి మండలంలోని 10 రైతు సేవా కేంద్రాల్లో పిఎండిఎస్ ప్రక్రియ అమలుజరుగుతుందని వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు, అందులో భాగంగా శుక్రవారం నార్సంపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో మహేష్ బాబు అనే రైతు పొలంలో రెండు ఎకరాల్లో పిఎండిఎస్ సాగు చేయించడం జరిగింది పిఎండిఎస్ లో ఐదు ఆరు నుండి పది పన్నెండు రకాల విత్తనాలు ఒకేసారి ఒకే భూమిలో ఘన ద్రవ జీవామృతాల తోటి శుద్ధి చేసి పెల్లెటైజేషన్ అనే ప్రక్రియ ద్వారా భూమిలో తేమ లేనప్పటికీ పొడిగా ఉన్న భూమిలోనే ఈ విత్తనం వేయడం జరుగుతుంది వేసిన విత్తనాన్ని భూమిలో ఉన్నటువంటి క్రిమి కీటకాలు ఎట్టి పరిస్థితిలో నశింప చేయకుండా ఈ విత్తనము రెండు నుండి మూడు నెలల వరకు సురక్షితంగా ఉంటుంది విత్తనం వేసిన తర్వాత ఎప్పుడైతే కొంతవరకైనా వర్షము వర్షపాతం లభించేటప్పుడు వెంటనే మొలకెత్తడం జరుగుతుంది ఈ పిఎండిఎస్ ప్రక్రియ బీడు భూముల్లోనూ బంజరు భూములను చేసుకోవచ్చును పీఎండీఎస్ ద్వారా పశుగ్రాసము పశువులకు మేత దొరుకుతుంది అంతేకాకుండా లేత దశలో పచ్చి ఆకు ఎరువుగా భూమిలో కలియ దున్నుకోవచ్చు దానివలన నేలకు సారం చేకూరుతుంది కావున రైతు సోదరులు సదరు విషయాన్ని గమనించి విస్తృత స్థాయిలో పిఎండిఎస్ సాగు విధానాన్ని పాటించాలని తెలియజేయడమేంది, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్,రైతు సేవ కేంద్రం అధికారిని కుమారి రుక్మిణి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నారాయణప్ప ముత్యాలప్ప నాగేంద్ర శకుంతల రామాంజనేయులు యశోద శ్రావణి అపర్ణ మరియు కావ్య నబి రసూల్ రామాంజునమ్మ కునుకుంట్ల రైతు సేవ కేంద్రం అధికారిని కుమారి గౌతమి వీరందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడమైనది.

ముగిసిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి దేవస్థానం వేలంపాట

పూలహరాలు టెంకాయలు పూజ సామాగ్రి వాహనాలు పార్కింగ్ లకు వేలం

నల్లచెరువు,జూలై10.అక్షర టైమ్స్:- శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి దేవస్థానం యందు శ్రావణమాసం నెలకు గాను1 టెంకాయలు పూజా సామాగ్రి విక్రయించుకొను హక్కు 2 పూలహారాలు విడిపూలు విక్రయించుకొను హక్కు 3 పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కులకు వేలము పాట నిర్వహించడం జరిగినది ఈ వేలము 13/08/2026 నుండి 11/09/2026 వరకు మాత్రమే ఈ వేలములో 1టెంకాయలు పూజా సామాగ్రి విక్రయించుకొను హక్కునకు ఎం గంగ రాజు నాయక్ బాలేపల్లి తాండ వారు 3,20,000 లకు పాడుకొన్నారు (గత సంవత్సరం పాట 3,05,000 మిగిలిన పూలహారాలు విడిపూలు విక్రయించుకొను హక్కు పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను హక్కులకు సరైన పాట రానందున వీటిని తిరిగి 21/07/2026 వ తేదీ మంగళవారం ఉదయం 11.00 గంటలకు వేలము వేయబడును.ఈ వేలములో ఆలయ ఈఓ బి నరసింహ రాజు ఇన్స్పెక్టర్ వన్నూరు స్వామి మండల కన్వీనర్ రాజా శేఖర్ ఆలయ అర్చకులు సిబ్బంది మరియు భక్తదులు పాల్గొన్నారు

ఎస్ఐఆర్ పనులు వేగవంతం చేయాలి ఈఆర్ఓ వి.వెంకటేశు

ఆదివారం సాయంత్రం 6 గంటలలోపు 100 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తి చేయాలని ఆదేశవో



తాడిమర్రి,జూలై10.అక్షర టైమ్స్:- తాడిమర్రి మండలంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఈఆర్ఓ వి. వెంకటేశు మండలంలోని అన్ని బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం తాడిమర్రి మండలంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి బీఎల్‌వో వ్యక్తిగత బాధ్యతగా తీసుకుని నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన గైర్హాజరు, ఇతర ప్రాంతాలకు మారిన, మరణించిన, డూప్లికేట్ ఓటర్ల జాబితాను తక్షణమే సిద్ధం చేయాలని, బీఎల్‌వో-బీఎల్ఏ సమావేశాలు నిర్వహించి సమావేశ మినిట్స్‌ను బీఎల్‌వో యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. మరణించిన ఓటర్ల వివరాలను వెంటనే యాప్‌లో నమోదు చేసి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి బీఎల్‌వో ఈరోజే కనీసం 80 శాతం, ఆదివారం సాయంత్రం 6 గంటలలోపు 100 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జూలై 14 వరకు గడువు ఉందని ఎవరూ భావించవద్దని, ఆదివారం సాయంత్రం 6 గంటలే తుది గడువని, ఎలాంటి గడువు పొడిగింపు ఉండదని హెచ్చరించారు.నింపిన ఎన్యూమరేషన్ ఫారాలను ప్రజలు ఆదివారం లోపు సమర్పించేలా డప్పు ప్రచారం, మైక్ అనౌన్స్‌మెంట్లు తదితర ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అలాగే ఏ ఓటరినైనా "అన్‌కలెక్టెడ్"గా నమోదు చేసే ముందు కనీసం మూడు సార్లు ఇంటి వద్దకు వెళ్లి ధృవీకరణ నిర్వహించి, సంబంధిత ఆధారాలను భద్రపరచాలని ఆదేశించారు. ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా ధృవీకరించి మాత్రమే వివరాలు నమోదు చేయాలని, సోమవారం నాటికి ప్రతి ఓటరు డిజిటైజేషన్ జాబితా లేదా అన్‌కలెక్టెడ్ జాబితాలో తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో ప్రతి పోలింగ్ స్టేషన్‌ను స్వయంగా సందర్శించి ఎస్ఐఆర్ పనుల పురోగతిని పరిశీలిస్తానని, ప్రతి బీఎల్‌వో, సూపర్వైజర్ తనిఖీలకు సిద్ధంగా ఉండాలని ఈఆర్ఓ వి. వెంకటేశు స్పష్టం చేశారు. చివరగా, నిర్లక్ష్యం లేదా జాప్యానికి ఎలాంటి అవకాశం ఉండదని, ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నాణ్యతతో వంద శాతం పూర్తి చేయాలని బీఎల్‌వోలు, సూపర్వైజర్లకు ఈఆర్ఓ సూచించారు.

14న ఫ్యాప్టో నిరసన ర్యాలీ

కలెక్టరేట్ వద్ద పికెటింగ్ ను జయప్రదం చేయండి

జిల్లా ఫ్యాప్టో సంఘం నాయకులు

అనంతపురం,జూలై10.అక్షర టైమ్స్:- రాష్ట్రవ్యాప్తంగా జూలై 14న నిరసన ర్యాలీ, కలెక్టరేట్ల వద్ద పికెటింగ్ కార్యక్రమాల ఏర్పాట్ల గురించి స్థానిక ఉపాధ్యాయ భవన్ నందు ఏర్పాటు చేయబడిన రెండవ సన్నాహక సమావేశంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఫ్యాప్టో బాధ్యులు హృదయరాజు మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయుల న్యాయపరమైన పిఆర్సి ప్రకటన, ఆర్థిక, ఆర్థికేతర అంశాల గురించి మాట్లాడుతూ.. 12వ పిఆర్సి తక్షణమే ఏర్పాటు చేయాలని, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, 5 డీఏల బకాయిలను వెంటనే చెల్లించాలని, ఆర్టిఐలో చట్ట సవరణ చేసి ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ ను రద్దు చేయాలని, అంతవరకు టెట్ పరీక్షను ఉపాధ్యాయుడు బోధించే సబ్జెక్టు సంబంధించిన సిలబస్ ను పరిమితం చేసి అందరికీ ఒకే మార్కులతో (40 శాతం) పరీక్షను అఫ్ లైన్ లో నిర్వహించాలని, ప్రమోషన్లను చేపట్టాలని ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి సమస్యలకు పరిష్కారం దొరికే వరకు ఉద్యమాలు ఆగవని, ఈ సమస్యల సాధన కోసమై ఈనెల 14న తలపెట్టిన నిరసన ర్యాలీ, కలెక్టరేట్ వద్ద పికెటింగ్ ను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ పురుషోత్తం, కో చైర్మన్ ఓబులేసు, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ కోటేశ్వరప్ప, నీలూరు రమణా రెడ్డి, కె.నరేష్ కుమార్, కార్యదర్శులు కె.వెంకటరత్నం, డాక్టర్ ఆర్ సి అక్కులప్ప, వివిధ సంఘాల ప్రతినిధులు ఎస్.రామాంజనేయులు, రవీంద్ర, హనుమప్ప, గోపాల్ రెడ్డి,రమణయ్య, మహమ్మద్ రఫీ, శివమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భాష్యం విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఎన్నికలు

అనంతపురం,జూలై10.అక్షర టైమ్స్:- అనంతపురం నగరం హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు గల భాష్యం పాఠశాలలో విద్యార్థి ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల తరహాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, సమాజానికి సేవ చేయాలని ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఓటు హక్కుకు ఉన్న ప్రాముఖ్యతను, మ్యానిఫెస్టో అంటే ఏమిటి రాజకీయాల్లో యువత యొక్క ప్రాముఖ్యత, రాజకీయాల్లోకి యువత రావాల్సిన అవసరం ఉందని కొనియాడారు. చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సమాజం పట్ల దేశం పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలని దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జేడీఓ రవివర్మ మాట్లాడుతూ.. భాష్యం విద్యాసంస్థలో పిల్లలకు అన్ని రంగాలలో ప్రావీణ్యం పొందడానికి తర్ఫీదు ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జేడీఓ రవివర్మ ప్రిన్సిపల్ బాలకృష్ణ, హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

చిరంజీవి మిత్రుని కుమార్తె భవిష్యత్తుకు చేయూత

రూ.1.50 లక్షల డిపాజిట్

1996 -97 10వ తరగతి ఎస్సీసీఎస్ రైల్వే స్కూల్ బ్యాచ్ విద్యార్థుల సహాయం



ధర్మవరం,జులై10.అక్షర టైమ్స్:- స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా 1996-97 పదో తరగతి బ్యాచ్ మిత్రులు తమ తోటి మిత్రుడు చిరంజీవి కుటుంబానికి అండగా నిలిచారు. డయాలసిస్ చికిత్స పొందుతున్న చిరంజీవి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఆయన కుమార్తె హనీ దీక్షిత భవిష్యత్తు ఉన్నత చదువులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ముందుచూపుతో రూ.1.50 లక్షలను కెనరా బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా జమ చేశారు. ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ.... చిరంజీవి ఆరోగ్య పరిస్థితి కారణంగా కుటుంబంపై ఆర్థిక భారం పడిందని, అలాంటి సమయంలో ఆయన కుమార్తె విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హెడ్మాస్టర్ వెంకటప్ప మాట్లాడుతూ..... హనీ దీక్షిత ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సహాయ కార్యక్రమాన్ని మిత్రులు అభినందిస్తూ, నిజమైన స్నేహం అంటే కష్టకాలంలో అండగా నిలవడమేనని రిటైర్డ్ హెడ్మాస్టర్ వెంకటప్ప ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో చేనేత ప్రముఖులు, టిడిపి యువ నాయకులు సంధా రాఘవ, జింకాపురుషోత్తం, లోకనాథ్, జయ రాములు, హరి, పరంధామ, నాగవేణి, గోవిందమ్మ, గాయత్రి, ఫక్రునిస తదితరులు పాల్గొన్నారు.

19 మంది త్రిబుల్ ఐటీ సాధించడం గర్వించదగ్గ విషయం: డిఇఓ క్రిష్టప్ప

ధర్మవరం,జూలై10.అక్షర టైమ్స్:- పట్టణంలోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో త్రిబుల్ ఐటీ కు 19 మంది విద్యార్థినీలు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని డిఇఓ కిష్టప్ప తెలిపారు. ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేస్తూ, వివిధ రికార్డులను పరిశీలించారు. పాఠశాల మెయింటెన్స్ పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడం తోడ్పాటు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. బాలికల పాఠశాల కాబట్టి అందర్నీ సమానంగా చూస్తే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పడాలని ఉపాధ్యాయులకు సూచించడం జరిగింది అన్నారు. అంతేకాకుండా పాఠశాలలో ఉన్న ఈ విద్యార్థినిలు అందరినీ ఉపాధ్యాయులు తమ సొంత కుమార్తెల లాగా చూసుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని తెలిపారు. ఇప్పటికే జిల్లాతో పాటు రాష్ట్రస్థాయిలో ఈ పాఠశాల ఓ మంచి గుర్తింపు రావడం మా జిల్లాకు గర్వకారణం అని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎటువంటి పరిస్థితుల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా, కేవలం ఉపాధ్యాయులందరూ బోధనపైనే శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాల సమస్యలు ఏవైనా ఉన్న ఎడల నాకు విలువెంటనే తెలియజేయాలని, వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తారని వారు హామీ ఇచ్చారు. తదుపరి 19 మంది విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ, ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయులను, హెడ్మాస్టర్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కూడా చైర్మన్,ధర్మవరం నియోజకవర్గ అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

ధర్మవరం,జులై10.అక్షర టైమ్స్:- ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కూడా చైర్మన్, ధర్మవరం నియోజకవర్గ పరిశీలకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రోగ్రెస్ ను పరిశీలించారు.పట్టణంలోని గాంధీనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ-స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గంలో జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను సోమిశెట్టి వెంకటేశ్వర్లు నిశితంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయిలో ఓటర్ వెరిఫికేషన్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నియోజకవర్గంలోని పలు రకాల సమస్యలను సోమిశెట్టి దృష్టికి తీసుకురాగా, వాటిపై కూలంకషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నేత్ర దానంతో రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన నేత్ర దాత నీలం నాగరత్నమ్మ

ధర్మవరం,జులై10.అక్షర టైమ్స్:- నేత్రదానముతో రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన నేత్రదాత నీలం నాగరత్నమ్మ అని యువర్స్ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు వైకే శ్రీనివాసులు తెలిపారు.వారు మాట్లాడుతూ పట్టణంలోని శివనగర్ చెందిన నీలం నాగరత్నమ్మ (62) గుండెపోటు తో మరణించగా యువర్స్ ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారం మేరకు అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి.వై.కుల్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ వారి టెక్నీషన్ జి.రాఘవేంద్ర ఉదయం కంటి కార్నియా సేకరించడం జరిగింది అని తెలిపారు. నేత్రదానానికి సహకరించిన దాత కుమారులు నీలం నవీన్, శివకుయువర్స్ ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి బస్సు స్టేజ్ దగ్గర తప్పనిసరిగా బస్సు ఆపాలి.. ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ

ధర్మవరం,జులై10.అక్షర టైమ్స్:- అనంతపురానికి వెళ్లే ప్రతి ఆర్టీసీ బస్సు స్టేజ్ దగ్గర తప్పనిసరిగా బస్సు ఆపాలని, లేనిచో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. మాట్లాడుతూ ప్రయాణికుల నుండి చాలా ఫిర్యాదులు వస్తున్నాయని తప్పనిసరిగా బస్సులు ఆపి, ప్రయాణికులను బస్సులో ఎక్కించుకోవాలని తెలిపారు. అంతేకాక బస్సులు ఆపి వేరే బస్సులో ఎక్కండి అనే ఉచిత సలహా ఎటువంటి పరిస్థితుల్లో ఇవ్వరాదని వారు హెచ్చరించారు. కావున కండక్టర్లు డ్రైవర్లు గమనిస్తూ సర్వీస్ చేయడానికి ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారని, ప్రయాణికుల భద్రత, వారి సేవలే మన బాధ్యత వారు తెలిపారు.

కాలవ భరత్ చేతుల మీదుగా ప్రమాద బీమా కింద రూ.5 లక్షల బీమా పత్రాల పంపిణీ

రాయదుర్గం,జూలై10.అక్షర టైమ్స్:- రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లడ్డు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా కింద మంజూరైన రూ.5 లక్షల బీమా పత్రాలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ అందజేశారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వశీ రూ.100 చెల్లించి పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకి పార్టీ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ బీమా ద్వారా లడ్డు ఇస్మాయిల్ మరణానంతరం రూ.5 లక్షల బీమా మొత్తం నామినీ ఖాతాలో జమ కావడం పార్టీ సభ్యత్వం ద్వారా లభించే భరోసాకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్ కుమార్,కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్ ఛైర్మన్ పూజరి శివ, డాక్టర్ షబ్బీర్, క్లస్టర్ ఇంఛార్జి ఇనాయత్, జామీల్ ఖాన్, సనావుళ్ల, ఘోర ఖలందర్,జీలాన్ ఖలందర్, ఆటో వెంకటేశులు, జావిద్ తదితరులు పాల్గొన్నారు

14వ తేదీ ఎస్ఐఆర్ సర్వే గడువు ముగుస్తుంది త్వరపడండి

పామిడి,జూలై10.అక్షర టైమ్స్:- గుంతకల్ నియోజకవర్గం పరిధిలోని పామిడి మండలం తహసిల్దార్ షర్మిల పత్రికా ప్రకటనలో ఈనెల 14వ తేదీన ఎస్ఐఆర్ సర్వే ప్రణాళిక గడువు ముగుస్తున్నందున ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారంను పూర్తి చేసి అంతలోపే మీ ప్రాంతపు బిఎల్ఓకు అందజేయాలని ఆమె పేర్కొన్నారు. సర్వే గడువు అయిపోయాక ఓటు కోసం బిఎల్ఓ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ వాలలో వీళ్ళను తిట్టుకోవడం లేదా ఎవరో ఒకరిపై ఏదో ఒక నిందలు వేయడం కంటే జూలై 14 కి ముందే ఓటు మ్యాపింగ్ చేసుకోండని పేర్కొన్నారు. ఈప్రక్రియ దేశవ్యాప్తంగా జరుగుతున్నందున గడువు దాటినంక ఎవరు ఏమి చేయలేరని ముందే జాగ్రత్త పడి ఎన్యుమరేషన్ ఫారం పూర్తి చేసి ఇవ్వడం మంచిదని, 21వ తేదీ విడుదల అయ్యే ముసాయిదా జాబితాలో మీ ఓటు గల్లంతయ్యే అవకాశం ఉందని ఆమె చనిపోయారు. ఎస్ఐఆర్ ఫారం పూర్తి చేయడం ఇబ్బందికరంగా ఉంటే ఓటర్లు రెండు పాస్ ఫోటోలు ఆధార్ జిరాక్స్ కాపీలు మీ ప్రాంతం బిఎల్ఓ కు అందజేయాలన్నారు. సర్వే వేగవంతం చేయుటలో భాగంగా ఆ ప్రాంతపు బిఎల్ఎ,ఆశావర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు బూతు ఏజెంట్లు బిఎల్ఓకు సహకరించాలని ఆమే విజ్ఞప్తి చేశారు. పామిడి మండల వ్యాప్తంగా 38885 ఓట్లు ఉండగా 6909 మంది ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలు ఇవ్వలేదన్నారు. మీఓటు మీహక్కు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు.

గుంతకల్ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరా కు అంతరాయం ఉంటుందని తెలియజేసిన ఏడి నాగేంద్ర కుమార్

గుంతకల్,జూలై10.అక్షర టైమ్స్ ప్రతినిధి గుమ్మనూరు హరి : గుంతకల్ పట్టణం నందు రెండో శనివారం కావున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది కొన్ని ప్రాంతాలు మాత్రమే. సత్యనారాయణ పేట అంజలి నగర్ మారుతి నగర్, విజయనగర్ కాలనీ, పకీరప్ప కాలనీ, సంతోష్ నగర్, రాజేంద్రనగర్, పాత గుత్తి రోడ్ ఎస్ఎల్వీ థియేటర్, కాయగూరలు మార్కెట్, రేపు విద్యుత్ మరమ్మతులు కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుంది ఏడి నాగేంద్ర కుమార్ తెలియజేశారు. ప్రజలు అందరూ సహకరించాలని కోరారు కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్,జూలై10.అక్షర టైమ్స్ ప్రతినిధి గుమ్మనూరు హరి : గుంతకల్లు పట్టణంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంప్ కార్యాలయం నందు సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి హాజరు కావడం జరిగినది ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకున్న వారికి పేదవారి కుటుంబానికి పెద్ద కొడుకుల ఆంధ్రప్రదేశ్ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు అలాగే ఈ రోజున గుంతకల్లు నియోజకవర్గం దాదాపు 48 మందికి గాను 18,66,539 రూపాయలు అందించడం జరిగినది అలాగే మన గుంతకల్లు నియోజకవర్గం లో మొత్తం దాదాపుగా 970 మంది గాను 7 కోట్లు రూపాయలు నిరుపేద కుటుంబాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక సహాయం చేయడం జరిగినది సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో మన కూటమి ప్రభుత్వం తరపున ఎవరు పోటీ చేసిన గెలిపించుకొని తీరుతామని తెలియజేశా రు అలాగే మన గుంతకల్లు నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి బహుమతిగా ఇస్తామని ఈ సభముఖంగా తెలియజేస్తున్నాము కూటమి ప్రభుత్వానికి మరియు గుమ్మనూరు కుటుంబానికి రుణపడి ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు అనుబంధ కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాలవ భరత్ చేతుల మీదుగా ప్రమాద బీమా కింద రూ.5 లక్షల బీమా పత్రాల పంపిణీ

రాయదుర్గం,జూలై10.అక్షర టైమ్స్:- రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లడ్డు ఇస్మాయిల్ కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా కింద మంజూరైన రూ.5 లక్షల బీమా పత్రాలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ అందజేశారు.తెలుగుదేశం పార్టీ సభ్యత్వశీ రూ.100 చెల్లించి పార్టీ సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకి పార్టీ ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ బీమా ద్వారా లడ్డు ఇస్మాయిల్ మరణానంతరం రూ.5 లక్షల బీమా మొత్తం నామినీ ఖాతాలో జమ కావడం పార్టీ సభ్యత్వం ద్వారా లభించే భరోసాకు నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్ కుమార్,కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్ ఛైర్మన్ పూజరి శివ, డాక్టర్ షబ్బీర్, క్లస్టర్ ఇంఛార్జి ఇనాయత్, జామీల్ ఖాన్, సనావుళ్ల, ఘోర ఖలందర్,జీలాన్ ఖలందర్, ఆటో వెంకటేశులు, జావిద్ తదితరులు పాల్గొన్నారు

తాడిపత్రి టీడీపీ కార్యాలయంలో ఘనంగా 'ప్రజా దర్బార్'

తాడిపత్రి,జూలై10.అక్షర టైమ్స్:- ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారికి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అశ్మిత్ రెడ్డి అన్నారు. అందులో భాగంగా శుక్రవారం తాడిపత్రి పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు స్వయంగా వివరించారు.

అధికారులకు తక్షణ ఆదేశాలు

ప్రజా దర్బార్ వేదికగా బాధితుల నుంచి స్వయంగా అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి, వాటిపై తక్షణమే స్పందించారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి సమస్యకు సత్వర పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజలతో నేరుగా

మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకోవడం ద్వారా.. ప్రజా పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు జేసీ అశ్మిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద

ఎత్తున ప్రజలు,అధికారులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువతకు వ్యసనం వద్దు, జ్ఞానోదయం కావాలి

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పిలుపు

నిండు జీవితాన్ని నాశనం చేసుకోవద్దండి

తల్లిదండ్రులు చెప్పిన మాట వినాలి

యువకులు, విద్యార్థులను మాదక ద్రవ్యాల బారి నుంచి విముక్తి కల్పించాలన్న లక్ష్యం

ధర్మవరం,జులై10.అక్షర టైమ్స్:- యువతకు వ్యసనం వద్దు, జ్ఞానోదయం కావాలి అని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్మవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ కలిసి జండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ , డి ఎల్ ఎస్ ఏ రాజశేఖర్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని వారి పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, సమాచారం కోసం 1972 టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని తెలిపారు. ఎప్పుడూ సాధారణ ప్రజలతో మాట్లాడే తమకు, ఈరోజు ఉత్సాహవంతులైన యువతను, దేశానికి ఎంతో కీలకమైన విద్యార్థులను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.గంట సేపటి నుండి ఎంతో క్రమశిక్షణతో

ఎదురుచూస్తున్న విద్యార్థుల తీరును ఆయన అభినందించారు.తాము చదువుకునే రోజుల్లో డ్రగ్స్ వంటి వాటి గురించి వినేవాళ్లం కాదని, కనీసం టీవీలు కూడా ఉండేవి కావని గుర్తుచేశారు.కానీ నేటి యువతను పక్కదారి పట్టించడానికి చుట్టూ ఎన్నో రకాల ఆకర్షణలు (ఇంట్లో టీవీ, చేతిలో మొబైల్, బయట బైక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా వంటివి) ఉన్నాయని పేర్కొన్నారు.ఇన్ని ఆకర్షణలు ఉన్నప్పటికీ, వాటిని ఎదిరించి విద్యార్థులు తమ కెరీర్‌ను మౌల్డ్ చేసుకుంటున్నారంటే.. నాటి తరం కంటే నేటి తరం ఎంతో గొప్పదని వారు కొనియాడారు.స్నేహితుల ఒత్తిడి వల్ల అలవాటయ్యే సిగరెట్లు, డ్రగ్స్ వంటి వ్యసనాలు మొదట నెమ్మదిగా ప్రారంభమై, ఆ తర్వాత వాటి నుండి బయటపడటం చాలా కష్టంగా మారుతుందని హెచ్చరించారు. యోగా/వ్యాయామం చేయడం, ఉపాధ్యాయులను గౌరవించడం వంటి మంచి అలవాట్లను అలవర్చుకోవడానికి మనస్సును అదుపులో ఉంచుకుని ప్రత్యేకంగా శ్రమించాల్సి

ఉంటుందని ఉదాహరించారు.భగత్ సింగ్ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. యువత డ్రగ్స్ వంటి అలవాట్లకు బానిసలై తమ జీవితాలను పాడుచేసుకోవద్దని హితవు పలికారు.జిల్లాలో ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు. దీని కొరకు 1972 లేదా 112 టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించవచ్చని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ జి. అర్చన,ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ధర్మవరం తహసీల్దార్ దేవరాజ్ , మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు , రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ, బీజేపీ ఇంచార్జి,డాక్టర్ శ్రీనివాస రెడ్డి,సంధా రాఘవ, టీడీపీ ఇంచార్జి,శ్రీహరి, ఈగల్ విభాగం,డాక్టర్ జెథెస్వాని, సైకాలజిస్ట్,విద్యార్థులు,ఆశా వర్కర్స్, తధితరులు పాల్గొన్నారు.

బడిత పూజ చేయించుకోవడానికి మేము సిద్ధం చిందనూరు నాగరాజు

రాయదుర్గం,జూలై10.అక్షర టైమ్స్:- రాజకీయంలో గెలుపు ఉంటుంది ఓటమి ఉంటుంది అలాగని గెలిచిన వాళ్ళందరూ మహారాజులు ఓడిన వాళ్ళందరూ పనికిరాని వాళ్ళు అంతకన్నా కాదు, ఇప్పుడు గెలిచిన వాళ్లలో కొంతమంది ఒకప్పుడు పనికిరాని వాళ్ళు అయి ఉండొచ్చు రాబోయే రోజులలో తిరిగి ఓడిపోయి పని పాట లేకుండా మూలన కూర్చోనూ వచ్చు,గెలిచినాము కదా అని విర్రవీగితే ఆ తర్వాత రోజులలో ప్రజలు మూలన పడేసే రోజు దగ్గరగానే ఉంటుంది. కాలవ శ్రీనివాసులు తను ఏదో ఆకాశం నుంచి ఊడి పడినట్లు మిగతా పార్టీ వాళ్లు మిగతా రాజకీయ నాయకులు అందరూ ఎవరూ తనకు మించి లేరన్నట్టు అపహాస్యంగా మాట్లాడడం జరిగింది. వెయ్యి ఓట్లు పనికిరానివి అన్నట్టుగా మాట్లాడారు కానీ 2014 ఎన్నికల్లో అతనికి 1000 ఓట్లు తగ్గుంటే ఈపాటికి కాలవ శ్రీనివాసులు అనే వ్యక్తికి రాజకీయాలలో నామరూపాలు లేకుండా పోయేవాడు కాదా?మేము అతని గురించి మాట్లాడే విషయాలలో ఏదైనా అబద్ధం ఉంటే చెప్పాలి, ఏ విషయంలో అసత్యం మాట్లాడామో అని చెప్పకుండా, ఏ విషయాన్నీ కూడా ఇంతవరకు ఖండించకుండా, కనీసం వివరణ కూడా ఇవ్వకుండా అడ్డంగా మాట్లాడి విషయాన్ని వాస్తవాల నుండి ప్రజల దృష్టిని దారి మళ్లించి ఎదురుదాడి చేస్తే భయపడే వాళ్ళు ఎవరూ ఉండరనే విషయాన్ని ఆయన అర్థం చేసుకోవాలి. మేము మాట్లాడిన దాంట్లో ఏదైనా తప్పు ఉందా చెప్పండి. మల్లికేతి చెరువులో, దొడగట్ట చెరువులో, హులికల్లు చెరువులో, రాయదుర్గం నాయిని చెరువులో, మల్లాపురం చెరువులో, వేపరాళ్ళ చెరువులో,యన్.హనుమాపురం చెరువులో, కొండల్లో గుట్టల్లో జరిగిన మట్టి దందాలు అపద్దమా? ఏట్లో ఇసుక దందాలు, నేమకల్లులో కాంతారావు ద్వారా నడిపిస్తున్న అక్రమ క్వారీలు క్రషర్లు, ఓబులాపురం గనుల నుండి అక్రమ ఖనిజం తరలింపు, జాజరకల్లు గ్రామ పరిధిలో అక్రమ క్వారీలు క్రషర్లు,తన బంధువుల ద్వారా ఇతర రాష్ట్రాలకు ఇసుక ఎగుమతులు, రాయదుర్గంలో నడుస్తున్న మటకా దందా, తన అనుచరుల బెట్టింగుల దందాలు, సెక్స్ స్కాండల్ లో ఇరుక్కుని ఫోటోలు వీడియోలు వైరల్ అయి ప్రజలు అసహ్యించుకున్న ఒక నీచ వ్యక్తిని పవిత్రమైన మురడి ఆంజనేయ స్వామి దేవస్థానానికి పూజారిగా నియమించేందుకు సిఫారసు లేక ఇవ్వడం ఆ తర్వాత డబ్బులు తీసుకోలేదని కార్యకర్తలు చెప్తే ఇచ్చానని అది తప్పే అని క్షమాపణ మీరు చెప్పలేదా మీ అనుచరుల భూ కబ్జాలు అపద్దమా? నీ కుమారుడి అనుచరుడు ఏకంగా పోలీసులపైనే దాడి చేసినా, ఫోటోలు వీడియోలు వైరల్ అయినప్పటికీ అతనిపై చర్య తీసుకోకపోవడం అబద్ధమా? నీ అనుచరులు చేసిన వైద్యం వికటించి నిండు ప్రాణాలు బలైపోవడం అబద్ధమా లేక వారిని వెనకేసుకొచ్చి కాపాడుకోవడం అబద్ధమా? శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో నీ అనుచరులు గర్భగుడిలో ప్రవేశించి తవ్వకాలు జరిపి విగ్రహాలను తీసి పక్కన పెట్టి చేసిన ఘోర అపచారం అబద్ధమా? కర్ణాటక వాసిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి వేధింపులకు గురి చేస్తే కర్ణాటకలో ఆత్మహత్య చేసుకుని చనిపోతే కుటుంబ సభ్యులకు డబ్బులు ముట్టజెప్పి పంచాయతీ చేసి మాఫీ చేయడం అపద్దమా? తుంగభద్ర డ్యామ్ కాలువ పనులలో మీ యువ నాయకుడి పేరు వాడుకొని జరిపిన దందా అబద్ధమా? ప్రోటోకాల్ ఉల్లంఘించి మీ కుమారుడు ప్రభుత్వ ప్రారంభోత్సవాలు చేయడం అబద్ధమా? నగరవనం పేరుతో కోట్ల రూపాయలు దోపిడీ జరగడం అబద్ధమా? ఏది అబద్ధమో చెప్పండి వీటిలో చాలా విషయాలు మీ ఆస్థాన పత్రికలలో కూడా వచ్చాయి కదా కనీసం అప్పుడు కూడా మీరు ఖండించలేదు కదా అలాంటప్పుడు బెదిరింపులు ఎందుకు? రాగద్వేషాలకు అతీతంగా కర్తవ్యం నిర్వహిస్తానని ప్రమాణం చేసి ప్రజా ప్రతినిధిగా ఉన్న మీరు బడిత పూజ చేస్తానని,తాట తీస్తా అని బెదిరించడం మీ అధికార మదానికి మీ దురహంకారాని ప్రతిరూపం, అయినా సరే మీరు చెప్పినట్లే మీ బడిత పూజకు అలాగే తాట తీయించుకోవడాని మేము సిద్ధంగా ఉన్నాం ముహూర్తం ఎప్పుడైనా పెట్టుకోండి. అందరికీ వేదాలు వల్లించి మీరు మాత్రం అధికార మదంతో దుర అహంకారంతో బెదిరింపులకు పాల్పడితే భయపడే వాళ్ళు ఎవరూ ఉండరు. ఓపిక నశించిందని, ఇక వదిలిపెట్టేది ఉండదని,బడిత పూజ చేస్తామని, అంతు చూస్తామని, తాటతీస్తామని, దురహంకార పూరితమైన అనాగరికమైన బెదిరింపుల ద్వారా మీ కార్యకర్తలను ప్రజలను పక్కదారి పట్టించి అసలు విషయాలు మర్చిపోయెలా వారి దృష్టిని మళ్లించి మీ దారిన మీరు రాజకీయ పబ్బం గడుపుకోవాలని మీరు చేస్తున్నప్పటికీ మీ కార్యకర్తలు ప్రజలు మీరు అనుకున్నంత పిచ్చివాళ్లు కాదనే విషయం మీరు గమనించాలి. ప్రజలకు మీ కార్యకర్తలకు అన్ని విషయాలు తెలుసు,రాయదుర్గం వ్యాప్తంగా మీ కార్యకర్తలు కానీ ప్రజలు కానీ ఇక్కడ జరుగుతున్న అన్ని విషయాలను అడగడుగా చర్చించుకుంటున్నారు. సమయం కోసం వేచి చూస్తున్నారు అంతే. నీ బట్ట పాములకు, పేపర్ పులులకూ భయపడే వ్యక్తులు ఎవరూ లేరన్న విషయాన్ని గ్రహించండి. ఇసుక దందాలు వాళ్ళతోనో, మద్యం మాఫియాతోనో కబ్జా కోరులతోనో, బెట్టింగ్ రాయుళ్ళతోనో లేదా నీ మెప్పు పొందాలనుకునే వాళ్ళతోనో తిట్టించి బెదిరించి మీకు చాలైనట్టుంది కాబట్టి మీరే నేరుగా ఆ బాధ్యత తీసుకున్నట్టు కనబడుతుంది. అడవి దెయ్యం వచ్చి ఊరు దెయ్యాన్ని తరిమినట్టు ఎక్కడ నుండో వచ్చి మమ్మల్ని బెదిరించడం హాస్యాస్పదం. మాకు పడిన ఓట్ల గురించి మీరు వెటకారంగా మాట్లాడుతున్నారు మరి మీకు పడిన ఓట్ల గురించి అసలు సంగతి ఏంటి? పరకాల ప్రభాకర్ చెప్పినట్టు అక్రమంగా పడిన ఓట్లు ఎన్ని? నీకు ఓటు వేయడం ఇష్టం లేకపోయినా కేవలం తెలుగుదేశం పార్టీ పై అభిమానంతో నీకు పడిన ఓట్లు ఎన్ని, కులాభిమానంతో పడిన ఓట్లు ఎన్ని? కాపు రామచంద్రారెడ్డి వైసీపీని వీడి మీకు మద్దతు తెలపడం వల్ల వచ్చిన ఓట్లు ఎన్ని? నిజంగా కాలవ శ్రీనివాసులు అనే వ్యక్తిని మెచ్చి ప్రజలు నీకు వేసిన ఓట్లు ఎన్ని? అన్ని లెక్కేస్తే అన్ని ఉద్దర ఓట్లే కానీ నీ సొంత ఓట్లు లేవనే విషయం మర్చిపోయారా? మీకు దమ్ముంటే రాజీనామా చేసి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయండి మీపై నేను ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తాను ఎవరి సత్తా ఏమిటో అప్పుడు తెలుస్తుంది, నాకన్నా ఒక్క ఓటు అయినా మీకు ఎక్కువ పడితే నేను శాశ్వతంగా రాజకీయాలు వదిలిపెట్టి రాయదుర్గాన్ని వదిలిపెట్టి జీవితంలో రాయదుర్గంలో అడుగుపెట్టకుండా వెళ్ళిపోతాను అందుకు సిద్ధమైతే తెలపండి, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

రాప్తాడు నియోజకవర్గంలో సర్వే కార్యక్రమాన్ని పరిశీలించిన అబ్జర్వర్ పద్మలతా రెడ్డి

అనంతపురం/రూరల్,జూలై 10.అక్షర టైమ్స్:- రాప్తాడు నియోజకవర్గ అబ్జర్వర్ పద్మలతా రెడ్డి శుక్రవారం ఆకుతోటిపల్లి, ఇటుకలపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న "సర్" (ఎస్ఐఆర్) ఓటరు సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిని పరిశీలించిన ఆమె, ప్రతి అర్హులైన ఓటరిని తప్పకుండా గుర్తించి 100 శాతం ఓటరు సర్వే పూర్తి చేయాలని బీఎల్ఏలు బీఎల్వోలు కు సూచించారు. ఎలాంటి అర్హులైన ఓటరు సర్వేకు దూరం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జింక సూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ రాగే మురళీమోహన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నారాయణస్వామి, డీసీ బాబు, పూల నాగరాజు, చలపతి, చంద్రశేఖర్, చట్టా సూరి, ప్రవీణ్ గౌడ్, నవీన్ గౌడ్, తిమ్మప్ప, వెంకటరాముడు, నాగేంద్రతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రేపు ఎస్ఐఆర్ స్పెషల్ ఓటర్ క్యాంపులు

పెద్దవడుగూరు,జులై10.అక్షర టైమ్స్:- ఎన్నికల కమిషన్ మరియు జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు పెద్దవడుగూరు మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం - ఎస్ ఐ ఆర్ జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా 11.7.2026 శనివారం మరియు 12.7.2026 ఆదివారం రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 37,416 మంది ఓటర్ల ఉండగా, ఇప్పటివరకు 30,970 మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేయడం జరిగింది. ఇంకా 6,446 మంది ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ పెండింగ్‌లో ఉందని వారు వివరించారు. కావున మండలంలోని ఓటర్లందరూ ఈ స్పెషల్ క్యాంపెయిన్ దినాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ వద్ద ఉన్న సంబంధిత ఫారాలు మరియు అవసరమైన పత్రాలను తమ పరిధిలోని బి ఎల్ వో లకు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

ఏపీ గురుకుల పాఠశాలలో విద్యార్థికి పాముకాటు

విద్యార్థికి తీవ్ర అస్వస్థతతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలింపు



అనంతపురం, జూలై 10. అక్షర టైమ్స్:- అనంతపురం జిల్లా, రాగులపాడులోని బాలుర గిరిజన గురుకుల పాఠశాలలో శుక్రవారం ఆందోళనకర ఘటన చోటుచేసుకుంది. హాస్టల్ గదిలో ఉన్న తొమ్మిదో తరగతి విద్యార్థి తులసీ నాయక్‌ను ఓ పాము కాటువేసింది. పాముకాటుకు గురైన విద్యార్థి ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించడంతో పాఠశాల సిబ్బంది వెంటనే అప్రమత్తమై ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం అత్యవసరంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థికి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనతో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. హాస్టల్ ప్రాంగణంలో పాములు సంచరించకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.